# ప్రధానమంత్రి జన్-ధన్ యోజన


ప్రధానమంత్రి జన్-ధన్ యోజన

మేరా ఖాతా భాగ్య విధాత



నమస్తే గోపాల్
నమస్తే మేనేజర్ గారు. రండి కూర్చోండి.
మీకు తెలుసా? మీ ఊరిలో బ్యాంకు ఖాతాలు తెరిచే క్యాంపు జరుగుతోంది. అయితే మీరక్కడ కనబడలేదు. మీరు ఖాతా తెరవడం లేదా?
ఏం ఖాతా సార్! నా సంపాదనలో రోజువారీ ఖర్చులకు పోను నేనేమీ పొదుపు చేయలేక పోతున్నాను.
అయినప్పటికీ మీరు కనీసం ఎంతో కొంత పొదుపు చేస్తూ ఉంటారు కదా! మీకు పాన్ / బీడి లేదా పొగాకు అలవాటుందా?
నాకు పాన్, బీడీ అలవాటు లేదు. కానీ గుట్కా / పొగాకు వాడుతాను.
మీరు ఒక రోజుకు ఎన్ని గుట్కాలు వాడుతారు?
సుమారు నాలుగైదు గుట్కాలు
నాలుగైదేనా! లేదు లేదు 8-10 తీసుకుంటాడు.



ఒక గుట్కా ఖరీదెంత?
ఈ రోజుల్లో గుట్కా ధర కూడా పెరిగింది. ఐతే నేను 2/- రూపాయల గుట్కానే వాడతాను.
అంటే గుట్కాలపై ప్రతిరోజు 10/- రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మీరు గుట్కా తినడం మానేస్తే రోజుకు 10/- రూపాయలు మిగల్చవచ్చు.
కొన్నిసార్లు ఇంకా ఎక్కువ గుట్కాలు తీసుకుంటాడు సార్.
మీరు రోజుకు 10 రూపాయలు పొదుపు చేస్తే నెలకు 300 రూపాయలు, ఆ లెక్కన ఒక సంవత్సరానికి 3600 రూపాయలు పొదుపు చేయగలరు.
సంవత్సరానికి 3600 రూపాయలే!!!
అవును. మీరు బ్యాంకులో ఖాతా తెరిచి ఈ డబ్బును ఆ ఖాతాలో వేస్తే బ్యాంక్ ఈ సొమ్ముపై వడ్డీ కూడా ఇస్తుంది.
ఇంత డబ్బు ఆ పై వడ్డీ కూడానా? అలాంటప్పుడు మన సొమ్ము చాలా పెరుగుతుంది. దానితో మన అమ్మాయి కమలకి కుట్టు మిషన్ కొనవచ్చు.



మీకు హఠాత్తుగా డబ్బు అవసరమైనపుడు లేదా ఎవరైనా జబ్బు పడితే ఏం చేస్తారో చెప్పండి?
మేం కొంత పొదుపు డబ్బు ఉంచుకుంటాం సార్. దానికి మించి అవసరమైతే మా ఊళ్ళో వడ్డీ వ్యాపారస్తుని దగ్గర అప్పు తీసుకుంటాం.
మీ డబ్బుని ఎక్కడ పొదుపు చేస్తారు?
ఒక మట్టి పాత్రలో గాని లేదా బట్టల్లో గాని మూటగట్టి ఉంచుతాం.
నేను డబ్బును ఒక బట్టలో గట్టిగా చుట్టి ముడి వేసి ధాన్యం డబ్బా లోపల దాచిపెడతాను.
అలాగైతే  డబ్బును దొంగలు తీసుకెళ్ళడం గాని, ఎలుకలు కొరకడంగాని జరగవచ్చు కదా!
అవును సార్. ఒకసారి ఊళ్ళో వరదలు వచ్చి డబ్బుతో సహా మా వస్తువులన్నీ కొట్టుకు పోయాయి.
అదే మీరు గనక మీ డబ్బును బ్యాంక్‌లో దాచుకుని ఉంటే అది సురక్షితంగా ఉండటమే కాక అత్యవసర సమయాల్లో ఉపయోగపడేది.
ఐతే సార్ అప్పుడు బ్యాంక్ కూడా వరదల్లో చిక్కుకుంది.




బ్యాంక్‌లోని అన్ని ఖాతాలకు సంబంధించిన వివరాలు ప్రధాన కంప్యూటర్‌లో సురక్షితంగా ఉంటాయి. కాబట్టి బ్యాంకులో దాచిన సొమ్ము ఎల్లప్పుడూ భద్రంగా ఉంటుంది. దానిని ఎప్పుడైనా ఎక్కడైనా తీసుకోవచ్చు.
బ్యాంక్ ఖాతా తెరవడంవల్ల మరికొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చెల్లింపులు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఇతర ప్రభుత్వ పథకాల సబ్సిడీ లాంటివి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో జమచేయబడతాయి. కావున బ్యాంక్ ఖాతా తెరవడం చాలా ముఖ్యం.
ఐతే ఇప్పుడు ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే లబ్ధిని పొందడం చాలా సురక్షితం.
మీకు 'ఆధార్' కార్డు ఉంటే దానిని బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేసుకుంటే అప్పుడు మీకు వచ్చే ప్రభుత్వ రాయితీలన్నీ ఎలాంటి అవకతవకలు లేకుండా మీ ఖాతాలోనే నేరుగా జమ అవుతాయి.
అలాంటప్పుడు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు పక్కదారి పట్టవు.
అంతేకాకుండా ఇతర గ్రామాల్లో లేదా నగరాల్లో ఉండే మీ మిత్రులకు మరియు బంధువులకు సులభంగా డబ్బు పంపవచ్చు. వారికి డబ్బు ఆ రోజే చేరుతుంది. వారు ఎప్పుడైనా డబ్బు తీసుకోవచ్చు. ఇప్పుడు చెప్పండి! బ్యాంక్ ఖాతా తెరవడం ముఖ్యం కాదా?
అవును సార్, నేను బ్యాంక్ ఖాతా ఎలా తెరవగలనో చెప్పండి.


ఖాతా తెరవడానికి మీ ఫోటోగ్రాఫ్‌తో పాటు మీ వ్యక్తిగత గుర్తింపు మరియు చిరునామా ధృవీకరణకు రేషన్ కార్డు, కరెంటు బిల్లు, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ కార్డు, 'ఆధార్' కార్డు లాంటి వాటిలో ఏదైనా ఒక పత్రం అవసరం ఉంటుంది.
ఈ పత్రాలన్నీ నా దగ్గర ఉన్నాయి సార్. కనుక రేపు నేను ఖాతా తెరవడానికి వస్తాను.
భార్య : రేపటిదాకా ఎందుకు? ఆ పని ఇవాళే చేయచ్చు. అలాగే గుట్కా తినడం కూడా ఈ రోజు నుంచే మానేయ్?



నమస్తే గోపాలన్నా. మీ ఇంటికి చుట్టాలొచ్చినట్టున్నారు.
నమస్తే కిషన్. రారా! ఈయన మన బ్యాంక్ మేనేజర్ గారు. మనకు బ్యాంకులో ఖాతా ఉంటే కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. అలాగే మనం ఖాతా తెరవడానికి సాయం చేస్తారు. నీవు కూడా తప్పకుండా ఒక ఖాతా తెరవాలి కిషన్.



సార్. ఇతను మా తమ్ముడు. ప్రక్క ఊరిలో ఉంటాడు. అయితే ఆ ఊరిలో బ్యాంక్ లేదు. ఇతనికి బ్యాంక్ ఖాతా తెరవడం వీలవుతుందా?
తప్పకుండా. ఇతను కూడా ఖాతా తెరవచ్చు. మా బ్యాంక్ మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) వాళ్ళ ఊరికి ఒక మిషన్ తీసుకొని వస్తాడు. అతనికి ఖాతా తెరిచి డబ్బులు కట్టించుకుంటాడు. కట్టిన డబ్బుకు మిషన్ నుంచి ప్రింటయ్యే రశీదు కూడా ఇస్తాడు.



ఆ ఖాతాలో నుంచి డబ్బు తీసుకోవాలనుకుంటే అతను ఇవ్వగలడా?
తప్పకుండా. బ్యాంక్ మిత్ర అవసరాన్ని బట్టి మీకు డబ్బులు కూడా ఇస్తాడు. అతను మిషన్ పై మీ వేలిముద్రను తీసుకొని దానితో మీ గుర్తింపును నిర్ధారించుకొని మీ ఖాతా నుంచి డబ్బు తీసి ఇస్తాడు. డబ్బు చెల్లింపుకు మిషన్ నుంచి రశీదు కూడా తీసి ఇస్తాడు.



లేదు సార్! నేను నా వేలిముద్ర ఎప్పుడూ, ఎక్కడా పెట్టను.
భయపడకు. బ్యాంక్ వడ్డీ వ్యాపారస్తుల్లాగా మీ వేలిముద్రలు తీసుకోదు. ప్రతి వ్యక్తి యొక్క వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుంది. వేలి ముద్రను బట్టి మిషన్ బ్యాంక్ ఖాతాదారును ఖచ్చితంగా గుర్తిస్తుంది.
అంతేకాక ఎ.టి.ఎం. నుంచి డబ్బు తీసుకోడానికి వీలుగా బ్యాంక్ మీకు 'రూపే' డెబిట్ కార్డు ఇస్తుంది. ఈ కార్డు ద్వారా మీకు ఒక లక్ష రూపాయల వరకు ప్రమాదబీమా సదుపాయం ఉంది. అది కూడా ఉచితంగా!
వడ్డీ వ్యాపారస్తుల్లాగా దీనిలో ఏదైనా మోసం గాని జరగవచ్చా?
అస్సలు లేదు. బ్యాంకులో అన్ని లావాదేవీలకు రశీదు ఉంటుంది. అలాగే మనం ఖాతాలో జమచేసిన మరియు తీసుకొన్న డబ్బు వివరాలన్నీ నమోదైన పాస్ పుస్తకం మనకు ఇస్తారు. అంతేకాక ఈ ఖాతాలోని డబ్బుకు మీరు నామినీని పెట్టవచ్చు. మీ ఖాతాకు మీ భార్య లేదా పిల్లల పేర్లను కూడా జతపరచవచ్చు.
అలాగే మీకు ఎప్పుడైనా డబ్బు అవసరమైతే మీ ఖాతాలో సొమ్ము నిల్వ లేనపుడు కూడా బ్యాంకు మీకు చిన్న మొత్తం అప్పు ఇచ్చే వీలుంది. మీరు దానిని సకాలంలో చెల్లిస్తే అప్పును 5000/- రూపాయల వరకు పెంచుతారు. ఈ సౌకర్యాన్ని 'ఓవర్ డ్రాఫ్ట్' అంటారు.



ఈ సౌకర్యం ఉంటే మీరు అప్పుకోసం వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్ళనవసరం లేదు.
ఇదంతా నేను నమ్మలేకపోతున్నాను సార్ !
కానీ బ్యాంక్ ఈ అప్పు మీద వడ్డీ వసూలు చేస్తుంది కదా సార్!
అవును, ఈ అప్పుపై వడ్డీ ఉంటుంది. ఐతే బ్యాంక్ వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది.
వడ్డీ వ్యాపారులకన్నా బ్యాంక్ ఎక్కు వ వడ్డీ వసూలు చేస్తుందని విన్నాను. నిజమేనా సార్?
లేదు. ఇది తప్పుడు సమాచారం. బ్యాంకు సంవత్సరానికి 12 శాతం వడ్డీ వసూలు చేస్తుంది. అంటే నూటికి నెలకు ఒక రూపాయి అన్నమాట.
ఐతే వడ్డీ వ్యాపారి నూటికి నెలకు ఐదు రూపాయల వరకు వసూలు చేస్తాడు. అది బ్యాంకు వడ్డీ కన్నా ఎంత ఎక్కువో గమనించండి !
ఓరి దేవుడా! అంటే ఈ వడ్డీ వ్యాపారులు మమ్మల్ని దోపిడీ చేస్తున్నారు.


బ్యాంక్ వడ్డీ ఇంత తక్కువైతే మేము అప్పుకోసం వేరే చోటికి ఎందుకెళ్ళాలి? బ్యాంకులోనే తీసుకోవచ్చుగా. సార్, బ్యాంకు లిచ్చే ఇతర రుణ సౌకర్యాలేమైనా ఉన్నాయా?
బ్యాంక్ ద్వారా ఎన్నో రకాల రుణ సౌకర్యాలను పొందవచ్చు.
విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వంటి పంట పెట్టుబడులకు అప్పు ఇస్తుంది. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు అప్పు ఇస్తుంది. అంతేకాక పాడిపరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం లాంటి అనేక పెట్టుబడులకు రుణాలిస్తుంది. బ్యాంక్ మీ పిల్లల చదువుకు, ఇల్లు కట్టుకోవడానికి కూడా అప్పు ఇస్తుంది.
అంటే మా అమ్మాయికి కుట్టు మిషన్ కొనడానికి డబ్బు తక్కువైతే దానికి నేను బ్యాంక్ నుంచి అప్పు తీసుకోవచ్చా?
తీసుకోవచ్చు. ఐతే మీ అమ్మాయిని బాగా చదివించండి. దాని కొరకు బ్యాంకు అప్పు ఇస్తుంది.
అంతేకాకుండా కిసాన్ కార్డు, సాధారణ క్రెడిట్ కార్డు లాంటి ఇతర సదుపాయాలు కూడా ఉన్నాయి.
ఇవి ఎలాంటి కార్డులు సార్ ? వీటితో మాకు ఉపయోగాలేమిటి?



ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీ దగ్గర్లోని పట్టణాల్లో కొనుగోళ్ళకు వెళ్ళునపుడు మీతో ఎక్కువ డబ్బు తీసుకెళ్ళడం సురక్షితం కాదు. ఒకవేళ డబ్బు దొంగతనం జరిగితే చాలా కష్టమైన పరిస్థితి వస్తుంది.
అవును సార్. మా డబ్బు పోతుందేమోనని ఎప్పుడూ భయంగా ఉంటుంది.



ఈ కార్డులనుపయోగించి మీరు బ్యాంక్ ఎ.టి.ఎం. నుండి డబ్బు తీసుకోవచ్చు.
సార్, మాకు ఎ.టి.ఎం. మిషన్ ఉపయోగించడం రాదు.



అది చాలా సులభమండి; మీకు కార్డు జారీ చేయునపుడు ఒక 'పిన్' నంబర్ ఇస్తారు. మీరు దానిని రహస్యమైన, మీకే ప్రత్యేకమైన నాలుగంకెల 'పిన్' నంబర్‌తో మార్చుకోవచ్చు. అలాంటి మీ ప్రత్యేక 'పిన్ ' నంబరును ఎవ్వరికీ తెలియనివ్వరాదు.
తర్వాత ఏం చేయాలి సార్ ?


మీరు ఈ కార్డును ఎ.టి.ఎం. మిషన్‌లో పెడితే, మిషన్ మీ రహస్య 'పిన్' నంబరును అడుగుతుంది. మీరు సరైన నంబరు నొక్కితేనే మిషన్ మిమ్మల్ని గుర్తించి ' మీరు డబ్బు తీసుకుంటారా', 'సొమ్ము నిల్వ తెలుసుకుంటారా', 'స్టేట్‌మెంట్ కావాలా' మొదలగు ప్రశ్నలు అడుగుతుంది. మీరు డబ్బు తీసుకోవాలనుకుంటే మిషన్ 'కీ బోర్డు' పై (అంకెలున్న చోటు) అంకెలు నొక్కడం ద్వారా ఎంత డబ్బు కావాలో తెలపాలి. అప్పుడు డబ్బు మిషన్ నుండి దానంతట అదే బయటకు వస్తుంది. దానితోపాటు మీ ఖాతాలో ఇంకా ఎంత సొమ్ము నిల్వ ఉందో తెలిపే రశీదు కూడా వస్తుంది.
ఓహ్ ! ఇంత సౌకర్యమా! ఈ కార్డు చాలా ఉపయోగకరం.
మీరు ఎక్కడికి వెళ్ళినా అక్కడ ఏ.టి.ఎం. నుంచి డబ్బులు డ్రా చేసుకోవచ్చు. ఒకవేళ బ్యాంక్ మిత్ర రాలేకపోయినా మీరు వేరే బ్యాంక్ ఏ.టి.ఎం. ద్వారా కూడా డబ్బులు డ్రా చేసుకోవచ్చు.
ఈ కార్డుతో ఇంకా వేరే ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ కార్డును ఉపయోగించి దుకాణాల్లో నేరుగా వస్తువులు కొనవచ్చు. మనం చెల్లించాల్సిన సొమ్ము మన ఖాతాలో ఖర్చు వ్రాయబడుతుంది. మనకు దుకాణాదారు వస్తువులు ఇస్తాడు.
ఓహ్ ! అంటే మనం డబ్బు తీసుకెళ్ళకుండా కొనుగోళ్ళు చేయవచ్చు.
ఇది ఎంతో మంచి సదుపాయం! సార్, మాకేమో మార్కెట్లో చిరిగిన నోట్లు ఇస్తుంటారు. పట్టణాల్లో షాపులవాళ్ళు వాటిని తీసుకోరు. అలాంటి నోట్లను వాటిలో సగం విలువకే మేము మార్పిడిదారు వద్ద మార్చుకోవలసి ఉంటుంది.
నోట్లకు చిల్లర కావాలన్నా పెద్ద తలనొప్పి సార్


అలాగా ! బ్యాంకులో పాతబడిపోయిన / చిరిగిన నోట్లకు మార్పిడి సౌకర్యం ఉంది. మరియు చిన్న విలువ నోట్లు, నాణేలు కూడా ఇస్తారు.
నిజంగానా ! దీని గురించి చాలా కష్టపడుతున్నాం.
వాస్తవానికి ఎన్నో పనులు మనం బ్యాంక్ దగ్గరకు వెళ్ళనవసరం లేకుండా చేసుకునే వీలుంది. మీకు మొబైల్ ఫోన్ ఉందా?
నాకు మొబైల్ ఫోన్ ఉంది సార్
మీరు బ్యాంక్‌కు వెళ్ళకుండానే ఈ మొబైల్‌తో ఎన్నో పనులు చేసుకోవచ్చు.
అదెలా సాధ్యం సార్ ?
దీనిని 'యు.ఎస్.ఎస్.డి.' సౌకర్యం అంటారు. మీరు ఎ.టి.ఎం. మిషన్‌కు వెళ్ళిగాని, బ్యాంక్ శాఖకు వెళ్ళి గాని మీ మొబైల్ నంబరును మీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేసుకోవాలి. ఆ తర్వాత మీరు ఎస్.ఎం.ఎస్. పంపడం ద్వారా సులభంగా ఖాతాలో నిల్వ తెలుసుకోవచ్చు. మిని స్టేట్‌మెంట్ చూడవచ్చు. ఈ సౌకర్యం ద్వారా మీరు మీ బంధుమిత్రులు మరియు ఇతరుల ఖాతాలకు డబ్బు బదిలీ చేయవచ్చు.
ఇది మాకెంతో సౌకర్యంగా ఉంటుంది సార్. ఐతే మాకు ఖరీదైన లేదా అధునాతనమైన మొబైల్ ఫోన్లు లేవు సార్.


ఈ సదుపాయం ఏ మొబైల్ ఫోన్ ద్వారానైనా పొందవచ్చు.
సార్, ఈ విధానంలో మా డబ్బు నష్టపోయే ప్రమాదముంటుందా?
ఎలాంటి భయం వద్దు. ఈ పద్ధతి పూర్తిగా సురక్షితం


బ్యాంక్ ఎల్లప్పుడూ ఖాతాదార్లకు మంచి సౌకర్యాలిచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తుంది. మీకు మరో ఉదాహరణ! బ్యాంక్ చాలా చోట్ల ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసింది.
అవేమిటి సార్?


ఈ కేంద్రాల ద్వారా బ్యాంక్ ఖాతా వల్ల ప్రయోజనాలు, బ్యాంక్‌తో ఇతర సౌకర్యాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అవే విషయాలతో పాటు వ్యవసాయంలో మెరుగైన పద్ధతులు, మార్కెట్ ధరలు వంటి సమాచారం కూడా అందిస్తారు.
ఐతే ఈ సేవలకు మేము ఏదైనా ఛార్జీలు కట్టాలా?


ఏమీ లేదు. ఈ సేవలు పూర్తిగా ఉచితం.
చాలా గొప్ప విషయం! బ్యాంక్ మాకెంతో మేలు చేస్తున్నది.
మీరు కూడా బ్యాంకుకు సహాయపడవచ్చు. ఈ విషయాలన్నీ మీ స్నేహితులకు తెలపండి. మీతో పాటుగా వారిని కూడా ప్రతి కుటుంబానికి కనీసం ఒక ఖాతా తెరవమని చెప్పండి.
తప్పకుండా సార్. మేము ఈ విషయాలన్నీ మా గ్రామంలో అందరికీ తెలియజేస్తాం. అలాగే వారిని బ్యాంక్‌లో ఖాతా తెరవమని ప్రోత్సహిస్తాం.
మంచిది. నేను సెలవు తీసుకుంటాను. అప్పుడప్పుడు బ్యాంకుకు వస్తూ ఉండండి.
తప్పకుండా సార్, ఇదంతా మా మంచికే కదా?
ఈ విషయాలన్నీ తెలిపినందుకు మీకు కృతజ్ఞతలు.
ఇప్పుడు మా జీవితం హాయిగా నడుస్తుంది. మా చేలు పండుతాయి. మా పిల్లలు చదువుకుంటారు. మా పనులు చక్కగా నిర్వహించుకోగలం.
తప్పకుండా !

# आपकी आमदनी और खर्चों का लेखा-जोखा

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| नाम | गोपाल | | जमीन का क्षेत्रफल | 5 एकड़ | दुधारू पशु | दो गायें |
| आयु | 45 वर्ष | | परिवार के सदस्य | पत्नी, दो बच्चे, पिताजी | | |

**आमदनी**

| | मासिक रुपये | विवरण | वार्षिक रुपये |
|---|---|---|---|
| कृषि द्वारा | 10000 | 20 क्विन्टल प्रति एकड़ और 12रु. प्रति किलो की दर से | 120000 |
| पशुओं द्वारा | 4000 | 2000 रुपये प्रति महीने प्रति दुधारू गाय | 48000 |
| मेहनताना मजदूरी नौकरी | 0 | | 0 |
| व्यवसाय द्वारा | 1000 | एक छोटी सी किराने की दूकान | 12000 |
| सरकारी अनुदान | 200 | 65 वर्षीय पिताजी को सरकार द्वारा 200 रुपये प्रति महीने (सरकारी सुरक्षा) | 2400 |
| पूंजी विक्रय द्वारा | 0 | पुराने ट्रैक्टर को 1 लाख रुपये में बेचने पर | 100000 |
| कुल (अ) | 15200 | कुल (ब) | 282400 |

**खर्च**

| | मासिक रुपये | विवरण | वार्षिक रुपये |
|---|---|---|---|
| कृषि के लिए | 4167 | बीज, खाद, दवाई, मजदूरी के लिए 1000 रुपये प्रति एकड़ | 50000 |
| पशुओं के लिए | 2000 | चारा और दवाई 1000 रु. प्रति गाय के हिसाब | 24000 |
| भोजन के लिए | 3000 | | 36000 |
| स्वास्थ्य के लिए | 500 | पिताजी की दवाई | 6000 |
| कपड़ों के लिए | 200 | साल के 5000 रुपये (दिवाली के समय) | 5000 |
| शिक्षा के लिए | 200 | स्कूल की फीस 100 रुपये प्रति बच्चा | 2400 |
| आवास के लिए | | घर की मरम्मत के लिए | 10000 |
| मनोरंजन के लिए | 100 | मासिक 100 रुपये | 1200 |
| यात्रा के लिए | 150 | शहर जाने या भ्रमण के लिए | 1800 |
| पुराने ट्रैक्टर का बाकी लोन | | | 50000 |
| सामाजिक कार्यक्रम के लिए | | साल भर के दौरान | 500 |
| कुल (क) | 10117 | कुल (ड) | 186900 |

## आपकी आमदनी और खर्चों का लेखा-जोखा

| | | | | | |
|---|---|---|---|---|---|
| नाम | | जमीन का क्षेत्रफल | | दुधारू पशु | |
| आयु | | परिवार के सदस्य | | | |

| आमदनी | | | |
|---|---|---|---|
| | मासिक रुपये | विवरण | वार्षिक रुपये |
| कृषि द्वारा | | | |
| पशुओं द्वारा | | | |
| मेहनताना<br>मजदूरी नौकरी | | | |
| व्यवसाय द्वारा | | | |
| सरकारी अनुदान | | | |
| पूंजी विक्रय द्वारा | | | |
| कुल (अ) | | | |

| खर्च | | | |
|---|---|---|---|
| | मासिक रुपये | विवरण | वार्षिक रुपये |
| कृषि के लिए | | | |
| पशुओं के लिए | | | |
| भोजन के लिए | | | |
| स्वास्थ्य के लिए | | | |
| कपड़ों के लिए | | | |
| शिक्षा के लिए | | | |
| आवास के लिए | | | |
| मनोरंजन के लिए | | | |
| यात्रा के लिए | | | |
| बैंक लोन की किश्त | | | |
| सामाजिक कार्यक्रम के लिए | | | |
| कुल (क) | | कुल (ड) | |

**मेरी मासिक बचत (अ)-(क)=**
**मेरी वार्षिक बचत (ब)-(ड) =**

**<u>अब मैं निवेश करूंगा</u> -**
**बचत जमा खाते में –**
**आरडी जमा खाते में-**
**एफडी जमा खाते में-**